ప్రజాశక్తి

శనివారం 9 నవంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ-శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్'కు

నేడు సిఎం శ్రీకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈనెల 9న పున్నమిఘాట్లో విజయవాడ – శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ప్రయోగానికి శ్రీకారం చుట్టనున్నారు. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారు. దీనికి సంబంధించి విజయవాడ-శ్రీశైలం మధ్య శుక్రవారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. ముందుగా విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద నుంచి 'సీ ప్లేన్' శ్రీశైలం వెళ్లింది. అక్కడి జలాశయం నీటిలో సురక్షితంగా దిగింది. అనంతరం టూరిజం బోటింగ్ జట్టీ వద్దకు చేరుకుంది.

సిపిఎం 'ప్రజాపోరు' ప్రారంభం

అధిక ధరలు, మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా, మద్యం నియంత్రణ, ఖాళీ పోస్టుల భర్తీ కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం 'ప్రజా పోరు' పాదయాత్ర ప్రారంభమైంది.

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 14వ తేదీ వరకూ జరిగే ఈ కార్యక్రమంలో విజయవాడతోపాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో చేపట్టిన ప్రజాపోరును సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రారంభించారు. పలుచోట్ల ధరలు, ఉపాధి, తదితర ప్రజా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం నేతలు సూరిబాబు, రాజు, మస్తాన్, చినబాబు, గురప్ప, వరలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి సభ్యుల మధ్య వాగ్వాదం

● బందరు కౌన్సిల్లో ఐదు అంశాలకు ఆమోదం

బందరు కౌన్సిల్ సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మచిలీపట్నం నగర పాలక సంస్థ సాధారణ సమావేశం చివరి వరకు వాడివేడిగా సాగింది. కౌన్సిల్‌లోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం సాగింది. మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మచిలీపట్నం నగరపాలక సంస్థ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల బదిలీపై వచ్చిన అధికారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు బదిలీపై వచ్చి నాలుగు నెలలైనా కనీసం కౌన్సిల్‌లో అధికారపక్ష కార్పొరేటర్లకు ఎవరు ఏమిటో తెలియదని వైసిపి ఒకటో డివిజన్ కార్పొరేటర్ జోగి చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. తమ (మిగతా 2లో)

బంటుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

దాళ్వాకు అనుమతించి సాగు నీరివ్వాలని

రైతుల ర్యాలీ

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, బంటుమిల్లి

దాళ్వా సాగుకు ప్రభుత్వం అనుమతించి సాగు నీరు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో దాళ్వాసాగుకు అనుమతివ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మండల కేంద్రమైన బంటుమిల్లిలో శుక్రవారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ నుంచి రైతులు ర్యాలీని ప్రారంభించి ప్రధాన రహదారిమీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా నిర్వహించి దాళ్వాకు నీరివ్వాలని నినాదాలు చేశారు. మండల తహశీల్దార్ రైతుల వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళతానని రైతులకు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగేళ్లగా రబీకి నీరు నిలిపివేయడంతో ఒకపంట సాగుతో రైతుల ఆదాయం గణనీయంగా తగ్గిపోయి వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. సాగు లేకపోవడంతో చౌడు భూముల్లో ఉప్పు సాంద్రత పెరిగి ఖరీఫ్ పంటలోనూ దిగుబడులు తగ్గిపోతున్నాయని తెలిపారు. క్షార భూముల్లో రెండో పంటగా రబీలో అపరాలు సాగు చేస్తే విత్తనాల ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు దాళ్వా సాగు మినహా ప్రత్యామ్నాయం (మిగతా 2లో)

11న 'దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు - ప్రజల కర్తవ్యం'పై సభ

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : "దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు – ప్రజల కర్తవ్యం" అంశంపై ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు 'ప్రజా చైతన్య సభ' జరుగుతుందని సిపిఎం విజయవాడ నగర కమిటీలు ఒక ప్రకటనలో తెలిపాయి. నగరంలోని రాఘవయ్య పార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.రాఘవులు పాల్గొంటారని తెలిపాయి. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగే ఈసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి పాల్గొంటారని పేర్కొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : ధర్నాల్లో నేతల డిమాండ్

వార్తలు 6లో

స్వాగతం - సుస్వాగతం

ఉపాధ్యాయ ఉద్యమాల పురిటిగడ్డ అయిన గన్నవరంలో 9,10 తేదీల్లో షేక్ షాబ్జి వేదికలో అంగరంగ వైభవంగా జరుగుతున్న యూటీఎఫ్ కృష్ణాజిల్లా స్వర్ణోత్సవ మహాసభలకు విచ్చేయుచున్న అతిరధ మహారధులకు, ఉపాధ్యాయ నేతలకు, ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ...

50 YEARS 1974 - 2024

UTF గన్నవరం మండల యూనిట్

జి.రాజబాబు, ప్రధాన కార్యదర్శి

జి.వి.రవిబాబు, అధ్యక్షులు

మండల కమిటీ కార్యవర్గం :

డి.నవభారతి
టి.శ్రీనివాసరావు
డి. నాగసూర్యకుమారి,
కె.నాగరాజు
డి.శివప్రసాద్
సిహెచ్. రత్నకుమారి
జె. కుమారి
ఎన్. సుజశ్రీ
బి. జ్ఞానా నందం
కె. ఉమాశంకర్
ఎం.వి.చలపతిరావు
డి. కుమార్
కె.రంగారావు
పి.బాలశౌరయ్య
జి. జేమ్స్
ఎ.వి.రంగారావు,
డి. క ష్ణవేణి,
డి. బాల సుబ్బమ్మ,
జి.గోవిందరాజులు,

నేడు, రేపు గన్నవరంలో జరిగే సభలకు వస్తున్న

50 వసంతాలు ఉపాధ్యాయ లోకంతో మమేకమై 1974-2024

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

కృష్ణాజిల్లా శాఖ

స్వర్ణోత్సవ మహాసభలకు

విచ్చేయుచున్న

అతిధులకు, ప్రతినిధులకు

UTF

స్వాగతం - సుస్వాగతం

వేదిక : రోటరీ ఆడిటోరియం, గన్నవరం

UTF కృష్ణాజిల్లా శాఖ

వైసిపి, టిడిపి సభ్యుల మధ్య వాగ్వాదం

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలపై నాలుగు నెలలుగా తమకు ఎటువంటి సమాచారం అందడం లేదని మరో వైసిపి కార్పొరేటర్ మేకల సుధాకర్ (సుబ్బన్న), మరికొందరు అధికార పార్టీ కార్పొరేటర్లు ఆరోపించారు. కార్పొరేషన్లో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, కౌన్సిల్ ఆమోదం లేకుండానే కంప్యూటర్లు, టేబుళ్ల కొనుగోలుకు కార్పొరేటషన్ జూనియర్ అసిస్టెంట్లకు రెండు సందర్భాల్లో రూ.2.5 లక్షల మేర అడ్వాన్సులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులను దుర్వినియోగం చేసే హక్కు ఎవరికీ లేదన్నారు. 2023-24లో కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆడిట్ రిపోర్టుపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని పట్టుబట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఇష్టం వచ్చినట్లు బదిలీ చేయడంతో నాలుగు నెలలుగా నగరంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని విమర్శించారు. కార్పొరేటర్లను సంప్రదించకుండానే రోడ్లపై గోతులు పూడ్చడానికి తప్పుల తడకగా అంచనాలు రూపొందించారన్నారు. జిహెచ్‌ఎంసి చట్టం కింద ప్రత్యేక సందర్భాల్లో కమిషనర్‌కు ముందస్తు అడ్వాన్సులు చెల్లించే వెసులుబాటు ఉందని, తర్వాత కౌన్సిల్‌లో పెట్టవచ్చని కమిషనర్ చోడే సత్యవీర వెంకట బాపిరాజు సమాధానం ఇచ్చారు. దీనిపై టిడిపి ఫ్లోర్‌లీడర్ ఎం.సమతాకీర్తి, కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము స్పందిస్తూ అజెండాలోలేని అంశాలపై అధికార వైసిపి కార్పొరేటర్లు గంటలతరబడి చర్చిండంపై అభ్యంతరం తెలిపారు. అజెండాలోని అంశాలు పూర్తయిన తర్వాత ఇతర అంశాలపై చర్చించాలన్నారు. అయితే వైసిపి సభ్యులు పట్టించుకోలేదు. కౌన్సిల్‌లో అధికార వైసిపి కార్పొరేటర్లు నాలుగేళ్లుగా చేసిందే ఇప్పుడూ పునరావృత్తం చేస్తున్నారని రాము ఆరోపించారు. "మీ నాలుగేళ్ల పాలనలో కమిషనర్ చంద్రయ్య సస్పెండ్ అయ్యారు" అని విమర్శించారు. మడుగు పోరంబోకు భూముల్లో ఇళ్లు వేయించి పేదల కడుపు కొట్టారన్నారు. దీనిపై అధికార వైసిపి సభ్యులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యులు ఐదుగురు మాత్రమే ఉన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మడుగు పోరంబోకు భూముల్లో పేదలు ఇళ్లు కట్టుకోవడానికి వైసిపి ప్రభుత్వం ప్రోత్సహించిందని, టిడిపి హయాంలో ఇళ్లు కూల్చి పేదల కడుపు కొట్టారని ప్రత్యారోపణ చేశారు. పేదల ఇళ్లు కూల్చివేతతో తమ పార్టీకి సంభంధం లేదని, కోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారని టిడిపి సభ్యులు అన్నారు. ఇలా సమావేశం ప్రారంభమైనప్పటి నుండి ముగిసే వరకు రెండు పార్టీల సభ్యుల మధ్య వాగ్వివాదం కొనసాగింది. అజెండాలో ప్రవేశ పెట్టిన ఆరు ఆంశాల్లో ఐదు ఆమోదించారు. సకాలంలో పన్ను చెల్లించిన వారికి ప్రోత్సాహాలు అందించే అంశాన్ని వాయిదా వేశారు. టేబుల్ అంశంగా నగరపాలక సంస్థకు న్యాయ సలహాదారు నియామకం అంశాన్ని సమావేశం ఆమోదించింది.

బంటుమిల్లి తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

దాళ్వాకు అనుమతించి సాగు నీరివ్వాలని రైతులు ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. ప్రభుత్వం దాళ్వా నీటి విడుదలకు ఉత్తర్వు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బంటుమిల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరామప్రసాద్, లంకదాసరి అజయ్‌ఘోష్, కృత్తివెన్ను మండల అధ్యక్షులు పట్టపు ఏసుబాబు, నాయకులు వి.సురేష్, పుప్పాల నరసింహరావు, మాజేటి శ్రీనివాసరావు, పుప్పాల బుచ్చిబాబు, గుండాబత్తుల కష్ణ, నల్లారి రామకష్ణ, పుప్పాల కష్ణ, వనుము రెడ్డి శ్రీనివాసరావు, నల్లగంచు వెంకన్న బాబు, రాయపు రెడ్డి జోజిబాబు,సుంకర వెంకన్న, వంగలరాజా, గౌరిశెట్టి నారాయణ, పొదిలి వెంకన్న, మల్ల ఆంజనేయులు తదితరులతోపాటు బంటుమిల్లి, ములపర్రు, పెందుర్రు, మునిపెడ, నీలిపూడి, చినపాండ్రేక, మల్లేశ్వరం, నాగేశ్వరరావుపేట తదితర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

10లోపు అమరావతి బాలోత్సవం రిజిస్ట్రేషన్లకు అవకాశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండుగ ఈనెల 15, 16, 17 తేదీల్లో జరుగుతుంది. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో జరిగే ఈ పిల్లల పండుగలో పాల్గొనేందుకు ఈనెల 10వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్‌కు 6305954249, amaravathibalostavam@gmail.com కు వివరాలు పంపవచ్చు.

ప్రత్యేక హోదాను విస్మరించిన కేంద్రం

వై.ఎస్.షర్మిల విమర్శ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఎపిసిసి ఒబిసి చైర్మన్‌గా నియమితులైన శౌంఠి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం కృష్ణాజిల్లా మచిలీపట్నం జి కన్వెన్షన్లో శుక్రవారం జరిగింది. డిసిసి అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎపి పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరాకరించిందన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.17 వేల కోట్ల విద్యుత్ భారాలు మోపకుండా కేంద్రం నుంచి చంద్రబాబు నిధులు రాబట్టలేపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బిసిలకు న్యాయం జరిగిందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 93 బిసి కులాలను 143కు పెంచారని, బిసి నాయకుల అన్ని డిమాండ్లను అంగీకరించి ఫీజు రియంబర్స్‌మెంట్, కార్పొరేషన్ రుణాలు అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి ఎవరు అధికారంలో ఉన్నా పదేళ్లుగా ఎపికి చెందిన ఎంపిలంతా బిజెపికి ఊడిగం చేస్తున్నారన్నారు. అయినా బిజెపి వల్ల రాష్ట్రానికి దక్కిందేమీ లేదన్నారు. అసెంబ్లీకి వెళ్లని జగన్, వైసిపి ఎంఎల్‌ఎలు తమ పదవులకు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఎంఎల్‌ఎలుగా ఎన్నికై అసెంబ్లీకి వెళ్లడానికి ధైర్యంలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడానికి ప్రజలు తమను ఎంఎల్‌ఎలుగా ఎన్నుకున్నారన్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, ఎఐసిసి ఇన్చార్జి పాలకవర్మ, డిసిసిబి ఇన్చార్జి మార్నీడు బాబ్జీ, మాజీ ఎంఎల్‌ఎ మస్తాన్ వలీ, పిసిసి జనరల్ సెక్రటరీ మొవ్వ మోహనరావు, విజయవాడ నగర ఇన్చార్జి నరహరశెట్టి నరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల ఇన్చార్జులు మతిన్, అందే శ్రీరామమూర్తి, ఒబిసి రాష్ట్ర పరిశీలకులు వెంకట్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SAKALABATHULA NAGA JYOTHI** (Old Name), D/o. SAKALABATHULA RANGA RAO, Resident of Door No.11-251, Tarakarama Nagar, Mylavaram Village, Mylavaram Mandal, N.T.R. District - 521230, A.P. I have changed my name to **SHAIK NAZENA** (New Name) W/o. SHAIK YASIN (previous name Donda Srinivasa Rao). Hereafter my name is known as **SHAIK NAZENA** (New Name) W/o. SHAIK YASIN (previous name Donda Srinivasa Rao).

CHANGE OF NAME

I, **Mohammad Gousunnisa W/o. Mohammad Abdul Rahiman (old name)** D.NO.30-26-3A, Kakani Nagar, 7th Cross, Chuttgunta, vijayawada-520002, NTR District ,Andhra Pradesh My Name has been changed to **Mohammad Gousunnisa Begum, W/o. Mohammad Abdul Rahiman (New name)** .Hereafter my name is known as **Mohammad Gousunnisa Begum, W/o. Mohammad Abdul Rahiman** .

మహారాజ శ్రీ గౌరవ ఖమ్మం స్పెషల్ జ్యుడిషల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (మొబైల్) నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
ఓ.యస్.నెం 1285/2023

బిట్వీన్ :
1. యడమకంటి నాగామణి
2. కుంచము కళ్యాణి.
3. అచ్యుత శ్రీదేవి. .....వాది

మరియు
1) మన్నేపల్లి పద్మజ
2) ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి... ప్రతి వాదులు

టు,
మన్నేపల్లి పద్మజ.భర్త: సితారాంమూర్తి. వయసు: 44,వృత్తి :గృహిణి. ఇంటి నెంబర్ 13-54 అడ్డాల బజారు, జగ్గయపేట. కృష్ణ జిల్లా

నోటీసు

పైన తెలిపిన వాదులు డిక్లరేషన్ దావాను గౌరవ ఖమ్మం స్పెషల్ జుడిష్యల్ మెజిస్ట్రేట్ పస్ట్ క్లాస్ (మొబైల్) నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఓ.యస్.నెం 1285/2023 దావా దాఖలు చేసియున్నారు. అట్టి దావాలో ఎవరికైన అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న ఎడల **ది 27-11-2024 న వాయిదా ఉన్నది. కావున ఆ రోజు ఉ. గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలను తెలియజేయగలరు. లేనిచో సదరు కేసును మీకు పరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో //

ఖమ్మం
ది.08.11.2024

వి. రాజేశ్వరి
న్యాయవాది, ఖమ్మం,
సెల్ నెం: 9704264879

ప్రకటన

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నవ నిర్మాణ గ్రూప్ ఛైర్మన్ శ్రీయుతుల అప్పాల సాయినాథ్ గారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా, కేసరపల్లి గ్రామ కాపురస్తులు అన్నే (లేటు) నాగభూషణం గారు వారి తాలూకు ఆస్తుల గురించి వారి తదనంతరం జరగవలసిన ఏర్పాట్లను విశదీకరించుతూ ది. 11-2-1985న ఒక వీలునామాను వ్రాయించి సదరు వీలునామాను గన్నవరం సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు 9/1985 గా రిజిష్టరు చేయించి దరిమిలా సదరు వీలునామాను ఎట్టి మార్పులు, చేర్పులు, రద్దు వగైరా చేయకుండా మరి యెట్టి వీలునామా వ్రాయకుండా అదియే వారి ఆఖరి వీలునామాగా యుంచి ది. 11-6-1986వ తేదీన చనిపోయిన దరిమిలా సదరు వీలునామాను బట్టి కేసరపల్లి గ్రామంలో ఆర్.యస్.నెం. 223/1లో య.01-19 సెంట్లు మరికొంత ఆస్తులు కలిపి సదరు అన్నే నాగభూషణం గారి మనుమరాలు అయిన అన్నే శ్రీనివాసన్ గారి భార్య అన్నే సరోజనమ్మ @ సరోజిని గారికి సంక్రమించినది. దరిమిలా విక్రయించినది పోగా మిగిలిన 0-88 ట్లు, సబ్ డివిజన్ కాబడి సరియైన ఆర్.యస్.నెం. 223/1ఎలో య. 0-88ట్లు లలో భూమిని నా క్లయింటు అభివృద్ధి పరిచి నివాస యోగ్యమైన వాణిజ్య సముదాయాల నిర్మాణం చేయు నిమిత్తం అతి త్వరలోనే సదరు షెడ్యూలాస్తి యజమానురాలైన అన్నే సరోజనమ్మ @ అన్నే సరోజిని గారితో ఒక డెవలప్‌మెంట్ అగ్రిమెంటు పొందుటకు సంసిద్ధులైవున్నారు.

కావున షెడ్యూలాస్తిని అభివృద్ధి చెయ్యడంపై గాని, షెడ్యూలాస్తిపై ఎవరికైనా ఎటువంటి ఏ విధమైన హక్కులు గాని, క్లయిమ్‌లు గాని, మనోవర్తి ఛార్జీలు, హామీలు, కోర్టు తగాయిదాలు గానీ, అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని వున్నచో తగు నిర్ధారణ పత్రములలో నాకు గాని, నా క్లయింటు గానీ ఈ ప్రకటన తేదీ లగాయతు వారం రోజులలో రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయగలరు. తదుపరి షెడ్యూలాస్తిపై వచ్చు ఎటువంటి క్లయిములు నా క్లయింటును ఏ విధముగాను బైండు చేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు :
కృష్ణాజిల్లా, కేసరపల్లి గ్రామం, ఆర్.యస్.నెం. 223/1లో య.0-00ట్లు నివాస యోగ్యమైన స్థలం నకు హద్దులు.
తూర్పు : అన్నే రామారావు గారి ఆస్తి.
దక్షిణం : రోడ్డు
పడమర : అన్నే వీరభద్రరావు గారి ఆస్తి.
ఉత్తరం : పోరంబోకు స్థలం

విజయవాడ.
ది.5-11-2024

బి.వివేకానందమూర్తి,
న్యాయవాది,
టెలిఫోన్ కాలనీ, భవానీపురం.
విజయవాడ-12. సెల్ : 98482 78125.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
I.A. NO. 1021, 1022, 1023 / 2023
IN O.S. NO. 25/2022

Between :
M. Madhavi .... Petitioner
Vs
T.Prabhavathi .... Respondent

To,
R2 :T.Punna Rao, S/o Late Ranga Rao, R/o D.No. 61-3/3-11A, Balaji Nagar, Krishna Lanka, Vijayawada.

whereas the Petitioner filed the above suit against respondent for specific performance of agreement of Sale dt. 12-9-18. etc., reliefe : The respondent died and the petitioner filed I.A. No. 1021, 1022, 1023 / 2023 to condene the delay, to set a side the abatiment, being the legal heir of respondent to add you as respondent No. 2 . You either appear in person or through an advocate on 11-11-2024 at 10-30 A.M. in the above court failing which you will be set exparte and the matter will be decided in your absence

(By order of the Hon□ble court)
Smt. Kilaru Sarala Benarjee,
Advocate, Vijayawada.

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM II ADDI CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.1559 OF 2022

BETWEEN:
Anusuri Konda Kameswara Rao
....Petitioner

AND

Chanumolu Venkata Krishna Hari Prasad and Others.
...Respondents.

To,
1. Chanumolu Venkata Krishna Hari Prasad,S/o.Satyanarayana Occ:Owner of car bearing no. AP-12-X-3123,R/o.H.No.1-119, Mylavaram Post and Mandal, Krishna dist,Andhrapradesh.
....R1

2. Chandans Subba Rao,S/o. Kancharaiah,Occ:Driver of car bearing no.AP-12-X-3123,R/o. H.No. Block 1Paraspeta Police Quarters,Machilipatnam,Krishna Dist **....R3**

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensation the Hon'ble court posted above case on 14-11-2024.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.M.Srinivas,Advocate
Flat No. 403,RK Residency,Medipally, Hyderabad.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కొర్నిపాడు

వేలము ప్రకటన

ఆర్.సి. నెం. 1/2024 **తేది: 08.11.2024.**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, కొర్నిపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో గల ఈ దిగువ చెరువులలో చేపలు పెంచి పట్టుకొనుటకు గాను ది:11.11.2024వ తేది సోమవారము మధ్యాహ్నం గం.,03.00లకు కొర్నిపాడు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద శ్రీ విస్తరణాధికారి (పం.,రా.& గ్రా.,అ.,), పెదపారుపూడి వారి సమక్షములో గాని వారి అనుమతి పొందిన వారి సమక్షములో గాని బహిరంగ వేలం పాటలు జరుపబడును. సదరు వేలం పాటల యందు పాల్గొనదలచిన వారు ఈ దిగువ నుదహరించిన విధముగా ధరావత్తులు చెల్లించి వేలం పాటల యందు పాల్గోనవలెను. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకోనవచ్చును.

వ నెం	చెరువు వివరము	పాట కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1	ఊర చెరువు	2024 2025 సం//ము నుండి 2026-2027సం//ము వరకు (మూడు సంవత్సరముల కాలమునకు)	రూ. 30,000/-లు
2	బయట కోనేరు చెరువు	2024 2025 సం//ము నుండి 2026-2027సం//ము వరకు (మూడు సంవత్సరముల కాలమునకు)	రూ.5,000/-లు
3	దిండిగాని గుంట చెరువు	2024 2025 //ము నుండి 2026-2027సం//ము వరకు (మూడు సంవత్సరముల కాలమునకు)	రూ.15,000/-లు
4	హరిజనవాడ చెరువు	2024 2025 సం//ము నుండి 2026-2027 సం//ము వరకు (మూడు సంవత్సరముల కాలమునకు)	రూ. 10,000/-లు

(సం).దూడల లోకేశ్వరి,
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కొర్నిపాడు
పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా.

జి.బాబు రాజేంద్ర ప్రసాద్
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, కొర్నిపాడు
పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా.

బెల్ట్‌షాపుల జోరు

- ప్రతి గ్రామంలోనూ ఒకటి నుంచి నాలుగు షాపులు ఏర్పాటు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం బెల్టు షాపులను నిషేధిస్తామని చెప్పిన మాట నీటి మూటేనని ఆచరణలో తేలిపోయిందని ప్రతి ఒకరూ అంటున్నారు. గ్రామాల్లో ఇంటింటా మద్యాన్ని ఏరులై పారిస్తోందని చెబుతున్నారు. సుప్రీంకోర్టు మద్యం ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు. దీనిని మేధావులు, విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మద్యం షాపుల్లో రాత్రి 10 గంటల వరకు మందు విక్రయిస్తున్నారు. ఆ తర్వాత తెల్లవార్లు షాపు వద్ద ఓ వ్యక్తి ఉండి మద్యం అమ్మకాలు చేస్తున్నాడు. బాటిల్ కి 50 నుంచి 100 రూపాయలు అదనంగా తీసుకుంటున్నాడని మందుబాబులు చెబుతున్నారు. ఇక గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో ప్రతి గ్రామంలోనూ వీధికో బెల్టు షాపు నడుస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మద్యం అమ్మకాలకు బారులు తెరిచారే విమర్శలున్నాయి. అవి లేనిచోట బెల్టులకు ద్వారాలు తెరిచారని అంటున్నారు. ప్రస్తుతం మద్యం షాపులు ఊళ్లకు దూరంగా కొత్త ప్రదేశాల్లో ఏర్పాటు చేయడంతో మందు అందరికీ అందుబాటులో ఉండటం లేదు. ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేసినషాపులు ఎత్తేయాలని మహిళలు ఆందోళన చేస్తున్న పరిస్థితి ఉంది. ఈనేపథ్యంలో బెల్టులకు గిరాకీ పెరిగిపోయింది.

గ్రామాల్లో ఒకటికి నాలుగు బెల్టులు పెట్టుకుని విక్రయాలు చేస్తున్నారు. మందుబాబులు పూటుగా తాగి హడావుడి చేస్తున్నారు. పగలు కష్టపడి సంపాదించిన సొమ్మంతా మందుకే ఖర్చు చేస్తున్నారని మ హిళలు చెబుతున్నారు. బెల్టులతో మరింత ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. మండలంలోని ముస్తాబాద, సూరంపల్లి, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపుగూడెం, చిక్కవరం, కొత్తగూడెం, తెంపల్లి, చిన ఆవుటపల్లి, అల్లాపురం, బుద్ధవరం, అజ్జంపూడి, వీఎన్ పురం, చెంచులకాలనీ, గన్నవరం, మర్లపాలెంతోపాటు ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో, బాపులపాడు ఎండలంలోని 34 గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలంలోని ఏడు గ్రామాల్లో బెల్టులు వీధికోకటి ఏర్పాటయ్యాయని స్థానికులు చెబుతున్నారు.

ఒక్కో మండలంలో షాపులకంటే బెల్టుల్లో ఆదాయం బాగుందనే వాదనుంది. ఊరి జనాభాను బట్టి బెల్టులు నడుస్తున్నాయి. ఆదాయం ఎక్కువగా ఉండటంతో వాటిని ఏర్పాటు చేసేందుకు కొందరు పోటీ పడుతున్నారు. రాజకీయంగా అధికారులపై వత్తిడి చేస్తున్న పరిస్థితి కూడా లేకపోలేదు. ముస్తాబాదలో అదే జరుగుతోందని స్థానిక లు చెబుతున్నారు. అధికారులు బెల్టుల నియంత్రణకు వెళితే రాజకీయ ఒత్తిళ్లతో వెనక్కి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడలి ఏరియాల్లో పగలు, రాత్రి తేడాలు లేకుండా షాపుల్లో పెట్టి మందు అమ్మేస్తున్నారని మహిళలు తెలిపారు. కార్మికులు సంపాదించిన సొమ్మంతా మందుకే ఖర్చు పెడుతున్నారని అంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్న ఆచరణలో పని జరగడం లేదనే విమర్శ ఉంది. షాపుల్లో మందు కొనుగోలు చేసి రోడ్ల పక్కన తాగి బాటిళ్ల పొలాల్లోకి విసిరేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి బెల్టుల సంగతి చూడాలని మహిళలు కోరుతున్నారు.

మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా సురేష్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా ఎన్ సురేష్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన డీఎస్పీల బదిలీల్లో భాగంగా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న సురేష్ కుమార్ రెడ్డిని మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా ఉన్నతాధికారులు నియమించారు.

ఇళ్లస్థలాలు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం గన్నవరం మండలం కేసరపల్లి హౌసింగ్ లేఅవుట్ సందర్శించి గృహ నిర్మాణదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం కింద గతంలో గృహం మంజూరైన ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. వచ్చే మార్చి లోగా ప్రతి ఒక్కరూ గృహం నిర్మించుకుని బిల్లులు పెట్టుకోవాలని, కాలనీలో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం,గృహ నిర్మాణ శాఖ పిడి ఎస్ వెంకట్రావు, తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలంలోని కొత్త మాజేరు శివారు పాత మాజేరు గ్రామానికి చెందిన చలమలశెట్టి సూరిబాబు కేన్సర్ వ్యాధితో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు రావెళ్ల ఫౌండేషన్ ఛైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు నిడమానూరి దిలీప్ కుమార్, రావెళ్ల విజయ్ కుమార్, టీడీపీ నేతలు మోర్ల శివ, తుమ్మల గుంట గోపాలకృష్ణ, కమ్మెల పెదబాబు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయను

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కొంతమంది పార్టీ ద్రోహులు చేసే కుటిల రాజకీయాలు బ్లాక్మెయిల్ రాజకీయాలు తాను చేయనని, తనపై ప్రచారం చేసే కొంత మంది ఉడత ఊపులు లెక్కచేయని మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ అన్నారు. కుమ్మమూరు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన శుక్రవారం పత్రికా సమావేశంలో మాట్లాడారు. శనివారం వల్లూరుపాలెం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు చెన్నుపాటి శ్రీధర్‌ను పోలీసులు ఏమో కేసులు ఉన్నాయని ఎంక్వయిరీ కి పిలిచారనీ, తనపై కేసులు పెట్టమని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతోపాటు తాను కూడా పోలీసులకు చెప్పామని మాపై నిందారోపణలు చేశాడన్నారు. దీనికి మాకు ఎటువంటి సంబంధం లేదని, పోలీసులు అన్ని గ్రామాల

మాట్లాడుతున్న వీరపనేని శివరాం ప్రసాద్

నుంచి అనేక మంది పైన కేసులో ఉన్న వారిని పిలిపించి విచారణ చేపట్టారన్నారు. శ్రీధర్ చేసేవి కేవలం పార్టీ వ్యతిరేక చర్యలేనని, వెన్నుపోటు రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తాను వల్లూరు పాలెంలో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు వైసిపి అభ్యర్థితో చేతులు కలిపి కావాలని ఓడించాడని తెలిపారు. మాదే శివ శంకర్, చింతపల్లి వెంకటేశ్వరరావు, వీరంకి పరుశు రాం పాల్గొన్నారు.

మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మహిళలపై వేధింపులకు పాల్పడితే చట్టప్రకారం శిక్షలు తప్పవని రూరల్ఎస్సై కె.సురేశ్ బాబు అన్నారు. కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మహిళ భద్రత, సైబర్ నేరాలు, ఈవీజింగ్, ర్యాగింగ్, రోడ్డు భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోక్సో ఇతర చట్ట లు, శిక్షలను ఎస్సై సవివరంగా తెలియచేశారు. ర్యాగింగ్, ఈవీజింగ్ వంటి కార్యక లాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కళాశాల అధినేత సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శి వకుమార్, ఏఓ పి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఘంటసాల : గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఘంటసాల ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి తెలిపారు. కృష్ణాజిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు ఘంటసాల జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు, తెలిసిన వ్యక్తులు బాలికల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తే టీచర్లకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగించారు.

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాళ్ళ నేరాల నుండి తెలివిగా తప్పించుకోవాలని గన్నవరం సిఐ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం గన్నవరం సెయింట్ జాన్స్ హై స్కూల్లో నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ఆడపిల్లలు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అటువంటి సంఘటనలు ఎదురైనపుడు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ , గన్నవరం సబ్ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఇతర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోవర్ధన్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ అమెరికా పార్టీ కార్యాలయానికి రావడంతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ టిడిపి అభివృద్ధికి నిర్మాణానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, మేడికొండ విజయ్, కొల్లూరి వాసు, తండు గంగాధర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గోవర్ధనను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన 15 మంది అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 14 లక్షల 57 వేల పన్నెండు రూపాయలకు చెందిన చెక్కులను శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.

కాలువలోకి దూసుకెళ్ళిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - పెదపారుపూడి (గుడివాడ) : పెదపారుపూడి మండలం వానపాముల గ్రామ వద్ద పంట కాలువలోకి ఆర్టీసీ బస్సు శుక్రవారం దూసుకెళ్లింది. సేకరించిన వివరాల ప్రకారం గుడివాడ బస్టాండ్ నుండి విజయవాడ బయలుదేరిన కాసేపటికి జరిగిన ప్రమాదం వానపాముల వద్ద స్టీరింగ్ కంట్రోల్ తప్పడంతో ఆర్టీసీ బస్సు పంట బోదిలోకి దూసుకు వెళ్లింది. రోడ్డు గుంతలమయం కావడంతో బస్సు కంట్రోల్ తప్పినట్లు డ్రైవర్ అధికారులకు వెల్లడించాడు. ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో 20 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్‌కు స్వల్పగాయాలు మినహా అందరూ సురక్షితంగా ఉన్నారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానిక చేరుకున్నారు. పెదపారుపూడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

ఆర్‌టిసి బస్సు పంటబోదెలోకి దూసుకెళ్ళిన దృశ్యం

గమ్యం చేరేలోపే ఆగిపోతున్న బస్సులు

ప్రజాశక్తి-మోపిదేవి : దివిసీమలో అవనిగడ్డ డిపో నుంచి నడుపుతున్న బస్సులు గమ్యం చేరే లోపు ఎక్కడ ఆగిపోతాయో కూడా తెలియని పరిస్థితుల్లో నడుస్తున్నాయి. ఇటీవల విశేష ప్రజాదరణ పొంది రద్దీగా ఉంటున్న అవనిగడ్డ-విజయవాడ కరకట్ట బస్సు సర్వీసులు ప్రయాణికులకు పగలే చుక్కలు చూపిస్తున్నాయి. శుక్రవారం మండల కేంద్రం మోపిదేవి వచ్చేందుకు బస్సు ఎక్కి మోపిదేవి చేరేలోపు నరకం కనబడిందని ప్రయాణికులు వాపోయారు. పై చిత్రంలో కనిపిస్తున్న బస్సు గేర్ల పడక డ్రైవర్ నానా అవస్థలు పడ్డాడు చెబుతున్నారు. గేర్లు పడట్లేదు అనే సమస్య గ్యారేజీలో నెల రోజుల నుంచి చెప్తున్నా డ్యూటీకి వెళ్లే ముందు ఇదే బస్సులు ఇస్తున్నారని డ్రైవర్ ప్రయాణికులతో తన కష్టాలు చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసీలో అద్దె బస్సుల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజా రవాణాని భ్రష్టు పట్టించిన పాలకులు ఎప్పుడు కళ్ళు తెరుస్తారో చూడాలి మరి.

ఇసుక రీచ్‌లో అనధికార వసూళ్లు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం లోని చోడవరం గ్రామంలో దారి ఖర్చులు అని చెప్పి తమ దగ్గర రూ.200 వసూలు చేస్తున్నట్లు

ట్రాక్టర్ డ్రైవర్లు వాపోతున్నారు. కాసరనేనివారిపాలెం చోడ వరం మధ్యన కృష్ణా నదిలో గత నాలుగైదు రోజులుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. కానీ నదిలోకి వెళ్లే రోడ్డు మాది అని చెప్పి కొందరు 200 రూపాయలు ఇస్తేనే నదిలోకి పంపిస్తామని అనధికారికంగా రోడ్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కానీ లోపల బాటలు సరిగా లేక ట్రాక్టర్స్ కూరుకుపోతుండడంతో మరల వాటిని బయటకు లాగటానికి సపరేట్‌గా మళ్లీ ట్రాక్టర్స్ పెట్టి దానికోసం 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇన్ని డబ్బులు ఖర్చు పెట్టినా కనీస సౌకర్యాలు లేవని, ఉచిత ఇసుక అని చెప్పి ప్రతిదానికి డబ్బులు అడుగుతున్నారని ఆవేదన చెందుతున్నారు.అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో అదే అదునుగా ఎవరికి నచ్చినంత వాళ్ళు ఎవరికి వచ్చినంత వసూలు చేసే పనిలో ఉన్నారు.

విద్యుత్ అధికారులు తనిఖీలు

ప్రజాశక్తి - గుడివాడ : విద్యుత్‌ను అనధికారికంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ విజిలెన్స్ సూపరిండెంట్ ఇంజనీర్ అల్ఫోన్స్, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వాసు, గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ గుడివాడ టౌన్, సబ్ డివిజన్ పరిధిలోని నందివాడ మండలంలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో గృహ, వాణిజ్య, ఆక్వా సర్వీసెలను పరిశీలించావ న్నారు. ఈ తనిఖీలలో 287 ఆక్వా, 1513 గృహాలు, 114 వాణిజ్య సర్వీసులలో 160 సర్వీసులు అదనపులోడును గుర్తించి రూ.5,81,000లు జరిమానా విధించారు.

ప్రజాసమస్యలపై పోరాడతాం : జోగి

మీడియాతో మాట్లాడుతున్న జోగి రమేష్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వైసిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ మంత్రి జోగి రమేష్‌ని ప్రకటించడంతో మైలవరం నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ కౌంటర్‌పై మాజీ మంత్రి జోగి రమేష్ ఇబ్రహీంపట్నంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రివర్స్ కౌంటర్ ఇచ్చారు. మైలవరం నియోజకవర్గంలోని సహజ వనరుల్ని ఎమ్మెల్యే వసంత లూఠీ చేస్తున్నారు అని ఆరోపించారు. మీడియా సమక్షంలో అవినీతిపై చర్చకు వస్తారా అంటూ సవాలు విసిరారు. మైలవరం నియోజకవర్గంలో ముఖ్యంగా ఇబ్రహీంపట్నంలో జరుగుతున్న బూడిద అక్రమాలపై నిలదీసేందుకు కార్యాచరణ చేస్తున్నామని, పోరాడుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో దుర్భరమైన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రజాసమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే గుత్తేదారులు, కుటుంబ సభ్యులు అక్రమంగా దోపిడీకి తెరలేపారని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న లూఠీలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో వైసిపి తరపున మైలవరం నియోజకవర్గం నుండే పోటీ చేస్తున్నానని వివరించారు. శాసనసభకు పంపేది, లేనిది ప్రజలు నిర్ణయిస్తారన్నారు. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు లేవని సాక్షాత్తు డిప్యూటీ సిఎం, సిఎంనే అనడం వారి పరిపాలన తీరుకు నిదర్శనం అన్నారు. ఇకపై ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాలతో 49వ డివిజన్ వీరయ్య వీధి కొండ ప్రాంతంలో మొదటి విడతగా రూ.34 లక్షల వ్యయంతో రిటైనింగ్ వాల్ (రక్షణ గోడ) నిర్మిస్తున్నామని బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ తెలిపారు. వీరయ్య వీధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను కూటమి నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య వీధి కొండ ప్రాంతవాసులు ఇకపై ఆందోళన చెందనవసరంలేదన్నారు. వర్షానికి మట్టి నాని కొండ రాళ్లు దొర్లకుండా ఈ రిటైనింగ్ వాల్ రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి అధ్యక్షులు బడుగు వెంకన్న, కొమరకిరణ్, ఎఇ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సచివాలయ ఇన్చార్జి విగ్నేష్, కాంట్రాక్టర్ విజయ్, జ్యోతిర్మయి స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లోని నాగోతి వారి వీధిలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు శుక్రవారం పరిశీలించారు. ఈ వీధి సుమారు రూ.4 లక్షల 20 వేల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పనిని మంచి నాణ్యతా ప్రమాణాలతో పనులు జరగాలని కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ అప్పాజీ కోరారు. ఈ రోడ్డు నిర్మాణ సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశీలనలో కాంట్రాక్టర్ మహేష్ పాల్గొన్నారు.

దుర్గగుడికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దుర్గమ్మ దర్శనార్థం ఉదయం నుండి యాత్రికులు క్యూ లైనులో వేచివున్నారు. నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీ హోమం తదితర సేవలలో పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి, స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పత్తిని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సౌమ్యం

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రంలో తొలి పత్తి కొనుగోలు కేంద్రం ముందుగా మన నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం నియోజకవర్గ రైతాంగానికి ఎంతో మేలు చేసే విషయమని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. నందిగామ మార్కెట్ యార్డు నందు సి సిఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తొలి రోజే పేమెంట్, మాయిశ్చర్ టెస్టింగ్ వంటి అంశాలను పరిశీలించి నాణ్యత గల పత్తికి రూ.7,521 లు ధరను నిర్ణయించి రైతులకు క్వింటాలుకు అందించినట్లు తెలిపారు. కార్యదర్శి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఉన్నం నరసింహారావు, శ్రీరాం, వడ్డెల్లి సాంబశివరావు, రాజా, వెంకట్రావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామం ఎస్‌సి వాడకు చెందిన మంతెన చిన్న మరియమ్మ ఇటీవల మృతి చెందారు. ఆర్థిక సమస్యలో ఉన్న వారి కుటుంబాన్ని టిడిపి యువ నాయకుడు, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి పెద్ద రోజు కార్యక్రమానికి తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం, రూ.5వేలు అందజేశారు. టిడిపి యువ నాయకులు మాతంగి రామారావు, ఉయ్యూరు సుకుమార్ రెడ్డి చాట్ల అచ్చియ్య పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశకక్తి - జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు : ఆరోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య రూ.7,10,468ల చెక్కును శుక్రవారం అందజేశారు. పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం గ్రామానికి చెందిన బొప్పిడి కోటి ఇటీవలే అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం వైద్యానికి అయిన ఖర్చు సిఎం రిలీఫ్ ఫండ్‌కి అప్లై చేయగా మంజూరయ్యాయి. ఆ చెక్కును బాధిత కుటుంబానికి ఎంఎల్ఎ అందజేశారు

కెఎఫ్‌సికి అత్యున్నత స్థానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐకానిక్ ఆహార శ్రేణిలో కెఎఫ్‌సీ రెస్టారెంట్ ది బెస్ట్ అని ప్రకటించారని సంస్థ ఇన్‌ఛార్జి కె.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు మూడు దశాబ్దాలుగా కేఎఫ్‌సీ ఫింగర్ లికిన్ చక్కని క్రిస్పీ చికెన్‌తో అభిమానులను ఆనందపరుస్తుందని తెలిపారు. ఈనవంబరులో కేఎఫ్‌సీ అత్యధికంగా విరకయాలు అవుతున్న తన ఆహార ఉత్పత్తుల శ్రేణిలో వేడుక చేసుకునేందుకు ఫ్యాన్స్ ఐకానిక్ హాట్, క్రిస్పీ చికెన్ , హాట్ వింగ్స్ నుండి బోన్‌లెస్ చికెన్ పాప్‌కార్న్, పెరి పెరి బోనలెస్ చికెన్, వివిధ రకాలైన జింగర్ బర్గర్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎం.జి.రోడ్డు వద్ద గల కేఎఫ్‌సీ రెస్టారెంట్ నందు అన్ని రకాలైన రుచులను పొందవచ్చని తెలిపారు.

ఆధార్ మార్పులకు విద్యార్థుల తిప్పలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : విద్యార్థులు వారి ఆధార్ కార్డులో గల తప్పులను సరి చేసుకునే నవీనకరణకోసం పడరానిపాట్లు పడుతున్నారు. ఆధార్ కార్డులో ఏది సరి చేయాలన్నా పుట్టిన తేదీ సర్టిఫికెట్ అవసరం ఉందని అది లేకపోతే పనికాదని ఆధార్ కేంద్రాల వారు చెప్పడంతో పుట్టిన తేదీ ధవీకరణ పత్రం కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏం చేయాలో అర్థం కాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్షర జ్ఞానం లేక అవగాహన రాహిత్యం గల తల్లిదండ్రులు పిల్లలు పుట్టిన రోజున నమోదు చేయాలనే విషయం తెలియక పట్టించుకోకపోవడంతో ఈ రోజు ఈ సమస్య తలెత్తింది. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కాక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా ఆందోళన చెందుతున్నారు.

'స్వచ్ఛ' జగ్గయ్యపేటగా మారుస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక ఊర చెరువును, పరిసర ప్రాంతాలను స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రాజగోపాల్ మాట్లాడుతూ ఊర చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తామని చుట్టుపక్క పరిసర ప్రాంతాలన్నీ చెత్త లేకుండా చెరువులు సైతం అభివృద్ధి పరుస్తామని చెరువులో పేరుకుపోయిన తూటాకు ఇప్పటికే తీసివేసేందుకు కృషి చేస్తున్నామని, అకాల వర్షాల వల్ల చెరువు చుట్టుపక్కల మొత్తం గడ్డి పెరిగిపోయి వాకింగ్ ట్రాక్‌పై నడిచేందుకు వీలు లేకుండా ఉందని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఊరచెరువు చుట్టుపక్కల ఉన్నవారు ఇంటిలో చెత్తను మున్సిపాలిటీ వారి ఆటోలో వేయాలని సూచించారు. కొంతమంది ఆకతాయిలు రాత్రి సమయంలో ఇక్కడ మద్యం సేవిస్తున్నారని ప్రజలు ఫిర్యాదులు చేయడంతో పోలీసుల పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుపయోగంగా పడి ఉన్న బీసీ కమ్యూనిటీ భవనాన్ని త్వరలోనే ఆక్షన్ ద్వారా శుభకార్యాలకు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ రామ్మోహన్, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర రాంప్రసాద్, సామినేని మనోహర్, గొట్టే నాగరాజు, వేదులాపురి సైద, కర్ల జోజి, పూసల పుల్లారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, షేక్ మాబ్మియా, గాలం శ్రీను, షేక్ అక్బర్, పితాని శ్రీనాథ్, కావేటి కోటి, మార్తి అచ్చయ్య, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

మోహన్‌రావు

సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం గురువారం రాత్రి ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ఎ-కాలనీలోని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా ఒకటో తారీకు ఇవ్వాల్సిన వేతనాలు సరైన సమయానికి అందుకోలేక పోతున్నామన్నారు. చివరికి ఒకటో తారీకు జీతాలు ఇవ్వాలని ఉద్యమాలు చేయాల్సి వచ్చిందన్నారు. 2022 ఏప్రిల్ నుండి వేతన సవరణ జరగాల్సి ఉండగా 2023 ఆగస్టు దాదాపు 16 మాసాల ఆలస్యంగా వేతన సవరణ జరిగిందన్నారు. విద్యుత్ సంస్థల్లో పెరుగుతున్న పని భారం అనుగుణంగా, రిటైర్డ్ అవుతున్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. 11 సంవత్సరాలుగా వర్క్ మెన్ కేడర్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి నోచుకోలేదన్నారు. ఏపీ జెన్కోలో 28 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమోషన్ కు నోచుకోని జూనియర్ ప్లాంట్ అటెండెంట్ లను, ప్లాంట్ అటెండెంట్ లు గా ప్రమోషన్స్ కల్పించాలన్నారు. అనంతరం వచ్చే మూడు సంవత్సరాలుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర నూతన కార్యవర్గ అధ్యక్షునిగా ఎం మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా వి.సుబ్బారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.నర సింహులు, ఏ అబ్దుల్ హమీద్ భాష, ఉపాధ్యక్షులుగా పి.ప్రసాద్‌రావు, సి.ఒ.హరి ఓబుల్ రెడ్డి, ఒక ప్రధాన కార్యదర్శిగా ఎస్.జి.శేఖర్, బి.కోటేశ్వరరావు, కార్యదర్శులుగా పి.గిరిబాబు, ఎస్.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఎ.గంగరాజు, సలహాదారునిగా జి.వెంకటేశ్వరరావు ఎన్నిక అయినట్టు తెలిపారు.

సొంత నిధులతో యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సొంత నిధులతో యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పిల్లలందరికీ చదువుతో పాటు క్రమశిక్షణ కూడా అలానే ఉండాలని, క్రమశిక్షణతో మంచి పిల్లలుగా ఉండాలన్నారు. ఇప్పుడు సమాజంలో డబ్బు సంపాదించడంలో పోటీ ఉందని, అలా కాకుండా మంచి చేస్తూ, మంచి చేయడంలో పోటీ పడాలని సూచించారు, కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరిని, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పుడు మర్చిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ చిట్టి బాబు, ప్రిన్సిపల్ వాణి, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, నోముల రఘు, దువ్వల రామకష్ణ, గింజపల్లి కష్ణ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగమణికి నివాళి

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామ సిపిఎం సహాయ శాఖ కార్యదర్శి కంచర్ల నాగరాజు సతీమణి కంచర్ల నాగమణి శుక్రవారం మృతి చెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. మృతదేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ మండల కమిటీ సభ్యులు, మండేపూడి చంద్రశేఖర్, బి.రాము, కొండయ్య తదితరులు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వైద్యశిబిరం సందర్శన

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఒక వరం లాంటిదని స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నెవీడు గ్రామంలో చిల్లకల్లు న్యూ హోప్ మినిస్ట్రీస్ వారిచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ఎంఎల్ఎ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యూ హోప్ మినిస్ట్రీస్ ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూ హోప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ పి. ప్రభుదాస్ ఫిలిప్, వడ్లమూడి రాంబాబు, కర్నాటి రఘు, రమేష్ ఆదిమల్ల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య

'స్వచ్ఛ సుందర చల్లపల్లి'కి పదేళ్లు

- 2014 నవంబర్‌లో ప్రారంభం
- డాక్టర్ పద్మావతి పాత్ర కీలకం

స్వచ్ఛ సుందర చల్లపల్లిలో పాల్గొన్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : మహాత్మాగాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ ఆశయాన్ని ఆచరణలో చూపుతున్న గ్రామం చల్లపల్లి. ఆనాడు ప్రధాని మోడీ చీపురు పట్టుకొని వీధులు శుభ్రం చేయటం చూసిన సెలబ్రిటీలు, కార్పొరేట్ దిగ్గజాలు, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ దిగ్గజాలు మేముసైతం అంటూ చీపురు పట్టి జై స్వచ్ఛ భారత్ అంటూ నినదించారు. స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ల పేరుతో ఎంతోమంది క్రీడాకారులు, సినీ నటులు ఒక ఏడాది హడావిడి చేశారు. కానీ ఆరోజు ప్రధాని మోడీ పిలుపు అందుకుని ఒక గ్రామంలో చీపురు పట్టుకున్న చేతులు నేటికి పదేళ్లుగా శ్రమిస్తూనే ఉన్నాయి. స్వయంగా విద్యావంతులు సుమారు పదేళ్లుగా శ్రమిస్తున్న ఏకైక గ్రామం కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు ఈ గ్రామంలో డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ టీ.పద్మావతి ఆధ్వర్యంలో 2014లో నవంబర్ నెలలో ప్రారంభించిన స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం చల్లపల్లి గ్రామ రూపురేఖలు సమూలంగా మార్చేసిందని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వైద్యులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, బాలలు తెల్లవారుజామున 4:30 నుంచి ఉదయం 6:30 వరకూ గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న ఏకైక గ్రామంగా దేశంలోనే చల్లపల్లి గ్రామం ప్రత్యేక స్థానం సాధించింది.

డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి దంపతులు శ్రమదానంతో పాటు గ్రామ పరిశుభ్రతతో పాటు అభివృద్ధికి ఉదారంగా తమ స్వంత డబ్బు ఖర్చు పెట్టడంతో చల్లపల్లి గ్రామం అనేక హంగులు సంతరించుకుంది. వారి ఉదారతకు దాతల ప్రోత్సాహం కూడా కొంతమేరకు తోడు కావటంతో చల్లపల్లిలో కీలక అభివద్ధి పనులు సాకారమయ్యాయి. డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తల అవిశ్రాంత శ్రమ, దాతల సహాయంతో డంపింగ్ యార్డ్, హిందూ శ్మశాన వాటిక సుందరమైన గార్డెన్, లాన్, అధునాతన సౌకర్యాలతో నందనవనాలుగా దర్శనమిస్తున్నాయి.

డాక్టర్ పద్మావతి పాత్ర కీలకం

డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ కొద్దిమంది కార్యకర్తలతో చేపట్టిన స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం మొదట పారిశుధ్య సేవలతో కొనసాగుతున్న దశలో ఆయన సతీమణి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ పద్మావతి రాకతో స్వచ్ఛ సుందర చల్లపల్లిగా విస్తత సుందరీకరణ, అభివద్ధి దిశగా పురోగమిస్తోంది. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం పదేళ్ల ప్రస్థానంలో ఎన్నో పేరు ప్రఖ్యాతులు సాధించింది. తెల్లవారుఝామునే దాదాపు యాభై మంది విద్యావంతులు ఊరి బాగు కోసం శ్రమదానం చేయటం ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రతి రోజు పొద్దున్నే గ్రామం కోసం రెండు గంటలు శ్రమిస్తున్న తీరు చల్లపల్లి గ్రామ ఖ్యాతిని ఎంతో మంది ప్రముఖుల దష్టిని ఆకర్షించింది. కేంద్ర పట్టణాభివద్ధి హెూదాలో ఉన్న సమయంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చల్లపల్లి గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తల శ్రమదాన సంస్కతిని ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత టీడీపీ ప్రభుత్వంలోనూ, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలోనూ రాష్ట్ర స్థాయి స్వచ్ఛతే సేవా సభలకు ఆహ్వానించి స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతిలను ప్రశంసించారు. ప్రముఖ సినీ గాయకులు స్వర్గీయ బాల సుబ్రహ్మణ్యం, సినీ పాటల రచయిత, గాయకుడు చంద్రబోస్, వందేమాతరం శ్రీనివాస్ ఇంకెందరో ప్రముఖులు ఈ గ్రామాన్ని సందర్శించి ప్రశంసలు కురిపించారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అరుణ సారిక

న్యాయ సేవా హక్కులపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అందరికీ అందుబాటులో న్యాయం అందించడమే జాతీయ న్యాయ సేవా దినోత్సవం లక్ష్యం అని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, జిల్లా న్యయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రామకష్ణయ్యలు అన్నారు నవంబర్ 9వ తేదీన జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణం నుండి జిల్లా కోర్ట్ సెంటర్ వరకు ప్రజలకు న్యాయ సేవా హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జిల్లా కోర్టు సెంటర్ లో మానవహారం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అరుణ సారిక తొలిత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, పారా లీగల్ వాలంటీర్లు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15న ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) ద్వారా కొత్త ఖాతాలను తెరిచేందుకు ఈ నెల 15 న ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మచిలీపట్నం పోస్టల్ సూపర్ డెంట్ కత్తి.ఆదినారాయణ ప్రకటనలో తెలిపారు. తపాలా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో కొత్త ఖాతాలను ప్రారంభించడం, ఆధార్ లింకేజీని సులభతరం చేయడానికి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్(డిబిటి) లబ్దిదారుల కోసం నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఖాతాలను పోస్ట్ ఆఫీసుల ద్వారా పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి18 సంవత్సరాల పైబడి ఉన్న కష్ణాజిల్లాలోని పౌరుల నిరుపయోగంలో ఉన్న ఖాతాలను పునరుద్ధరించుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మండల సమావేశానికి అధికారులు గైర్హాజరు

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో పాటు కొంతమంది శాఖల ఏఈలు సమావేశానికి హాజరు కాలేదు. దీనిపై ఎంపీడీవో విజయసారథి మాట్లాడుతూ మూడు నెలలకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసిన వారు హాజరు కాకపోవటంతో ఇకపై అధికారులు సమావేశాలకు హాజరు కాకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సునీల్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ, ప్రైవేటు వారికి కూడా విక్రయించవచ్చని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు విక్రయించే రైతులు 15 రోజుల్లోపు వారు పంట నమోదును చేసుకోవాలని తెలిపారు. మండలంలో ప్రతి గ్రామంలో మద్యం బెల్ట్ షాపుల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయని మండల పరిషత్ వైస్ ఎంపీపీ రవికుమార్ ఎక్సైజ్ ఎస్సైకి తెలిపారు. దీనిపై ఆమె పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య, వైద్య, పశు, ఇరిగేషన్, ఐసిడిఎస్, డ్రైనేజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు వారు నిర్వహిస్తున్న పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకరాజు, ఎంఈఓ 2 జి గోపాల రావు , ఏవో మహమ్మద్ ఇమ్రాన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

డ్రైనేజీ ఆక్రమించుకొని నిర్మించిన రామాలయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రామంలో రహదారుల ఆక్రమించుకొని నిర్మించిన కట్టడాలను తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని రామచంద్రపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు, పంచాయతీ సభ్యులు మండల స్థాయి అధికారులకు అర్జీలు సమర్పించారు. గ్రామంలోని నాలుగో వార్డు లో గల రామాలయం నుండి మేడి లంక గ్రామానికి ఆనుకొని ఉన్న కరకట్టవరకు 90 మీటర్ల మేర సిసి రోడ్డు మంజూరు అయింది. ఈ రహదారి దక్షిణ చిరువోలులంక రామచంద్రపురం పంచాయతీల ఆధ్వర్యంలో రహదారుల పనులు చేపట్టారు. ఈ 90 మీటర్ల రహదారిలో 20 మీటర్లు రామచంద్రపురం పంచాయతీ పరిధిలో ఉండగా ప్రస్తుతం రహదారి కి ఆనుకొని డ్రైనేజీ కూడా లేకుండా రామాలయాన్ని నిర్మించడంతోపాటు దాని ప్రహరీ గోడను పంచాయతీ రోడ్డున ఆక్రమించి కట్టడం జరిగిందన్నారు. అధికారులు కలగజేసుకొని డ్రైనేజీ ఏర్పాటుతోపాటు రహదారి పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అధికారులను కలిసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ బచ్చు ఆంజనేయులు, మట్టి పోతరాజు, కే సాయి పంచాయతీ వార్డు సభ్యులు బివి నాగలక్ష్మి, శివరాం ప్రసాద్ , ఎం వి సరస్వతి, సిహెచ్ రాణిలతో పాటు మరో 20 మంది గ్రామస్తులు అర్జీలు సమర్పించిన వారిలో ఉన్నారు

నిధులు మంజూరు

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంకలో అసంపూర్తిగా ఉన్న జల క్రీడల శిక్షణ కేంద్రం భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.రెండు కోట్లు నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో నాగాయలంకకు జల క్రీడల కేంద్రం మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న భవనాలను అసంపూర్తిగా వదిలేసిందన్నారు. తిరిగి ఆ భవనాలు పూర్తి చేయడానికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు నుండి రెండు కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జల క్రీడల శిక్షణ కేంద్రం ఏర్పాటు ద్వారా పర్యాటక, క్రీడా రంగాల అభివద్ధి జరుగుతుందన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పత్రిక విలేఖరులతో రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలను, తరగతి గదులను,మరుగు దొడ్లు ను ప్రతినిత్యం శుభ్రం చేస్తూ పిల్లల ఆరోగ్యం పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగు మాసాలు గా వేతనాలు అందడం లేదన్నారు. ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా నెలల తరబడి చెల్లించకుండా కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు అని రామరాజు విమర్శించారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : జువనైల్ జస్టిస్ చట్టం ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పర్యవేక్షణ అధికారి సత్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ లోగ నిర్దేశించిన ఫార్మాట్ లో దరఖాస్తు ఫారాన్ని విజయవాడ కార్యాలయానికి పంపాలన్నారు. ఇతర వివరాలకు http://wdcw.ap.gov.in సంప్రదించాలన్నారు. వివరాల కోసం 9100045423 గాని, జిల్లా బాలల సంరక్షణా అధికారి మోనిషా 9398583329 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఆటోనగర్ 2వ రోడ్డులో కె శ్రీను మేస్త్రి షెడ్డులో తమ్మిశెట్టి నరసింహారావు అనే కార్మికుడు కంటైనర్ వర్క్ చేస్తూ ఉండగా ప్రమాద వశాత్తు హ్యాండ్ కట్టర్ తన కాలుకు తగిలి పెద్ద గాయమైందని సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ గుడివాడ ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

కొండలమ్మ దేవస్థానం మహోత్సవం

పూజలు నిర్వహిస్తున్న ఈవో ఆకుల కొండలరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండ లమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం 16వ వార్షికోత్సవ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రాతకాల సమయంలో అమ్మవారికి అభిషేకం జరిగింది. శ్రీ అమ్మవారికి 16 రకాల పుష్పాలతో అత్యంత వైభవంగా అర్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. సాయంత్రం పంచహారతులు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు. .

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - మైలవరం : సారా రవాణా చేస్తున్న ఒకరిని శుక్రవారం అరెస్టు చేసినట్లు మైలవరం ప్రొహిబిషన్‌ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రూట్ వాచ్ చేస్తుండగా తిరువూరు రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద విస్సన్నపేట మండలం చంద్రుపట్ల తండాకు చెందిన బానోతు రామారావు 10 లీటర్ల సారాను ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తుండగా అరెస్ట్ చేశామన్నారు. కోర్టు ఆదేశాలతో విజయవాడ జిల్లా జైలుకు రిమాండ్‌కు పంపారన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం.దుర్గాప్రసాద్ రావు, సిబ్బంది రమేష్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : సిఐ

ప్రజాశక్తి- నందిగామ : చట్టాలపై అవగాహన అవసరమని నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు పేర్కొన్నారు. నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు చట్టాలపై, వారి విధి విధానాలపై ఆయన అవగాహన కల్పించారు. చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మహిళా పోలీసులు శాంతి భద్రతల పర్యవేక్షణ చేయాలని కోరారు. భారత్ టాకీస్, గాంధీ సెంటర్, రైతు పేట, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బి హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ , సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామ ఎసిపి రవికిరణ్ బదిలీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎసిపి రవికిరణ్ హెడ్‌క్వార్టర్‌కి బదిలీ అయ్యారు. శ్రీ కాకుళం జిల్లా కాశిబుగ్గ ఎసిపి కె.తిలక్ నందిగామ ఎసిపిగా బాధ్యతలు తీసుకోనున్నారు.

విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఎవి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గుడి షారోన్ సంజయ్ అనే స్కౌట్ విద్యార్థి విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ షేక్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్య పురస్కారం అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మన్మోహన్ స్కౌట్ మాస్టర్ డి.యోగేశ్వరరావుని, స్కౌట్ విద్యార్థినిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ చేతుల మీదుగా రాజ్య పురస్కారం అందుకునే అవకాశం డిఎవి కి దక్కడం ఆనందంగా ఉందన్నారు.

మహిళకు అండగా ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ – చందాపురం రోడ్లో ఓ మహిళకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో అదే సమయంలో అటుగా వెళుతున్న నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెంటనే స్పందించారు. తను ప్రయాణిస్తున్న కారును వెంటనే ఆపి తన సహాయకుల చే సదరు మహిళకు సపర్యాలు చేశారు. ఆమె వివరాలను సేకరించి ఆమె సాధారణ స్థితికి వచ్చేవరకు దగ్గరుండి ఆటోలో ఆమెను ఇంటికి పంపించే ఏర్పాటు చేశారు.

హెచ్ఐవి బాధితులకు షుగర్, బిపి పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హెచ్ ఐవితో బాధిప డుతూ ఎఆర్‌టి మం దులు వాడేవారికి షుగర్, బిపి పరీక్షలు తప్పని సరిగా చేయిం చు కోవాలని ఎపి స్టేట్ ఎయిడ్స్ కంట్రల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మంజుల సూచిం చారు. విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి ఎఆర్‌టి సెంటర్‌లో నేషనల్ ఎయిడ్స కంట్రోల్ ఆర్గనైజేషన్, ఎయిడ్స కంట్రల్ సొసైటీ, నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, సి డి సి, పెప్ఫార్, షేర్ ఇండియా సహకారంతో చేపట్టిన ఈ పరీక్షా శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఇండియా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె. జయకష్ణ, ఎఆర్‌టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర గౌతం అంబేద్కర్, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ మంజుల

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ధర్నాల్లో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మెమో నెం. 1214ను రద్దు చేసి, సంక్షేమబోర్డును పనిచేయించి, పథకాలను కొనసాగించాలని కోరుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో శుక్రవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు గుదిబండగా తయారయిన మెమో నెంబర్ 1214 రద్దు చేయాలని, సంక్షేమ బోర్డును పని చేయించాలని కోరుతూ యూనియన్ నేతలు, కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డికి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (వెల్ఫేర్‌బోర్డు)రాజేష్‌బాబుకు వినతిపత్రాలను నేతలు అందజేశారు. కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఇప్పటికయినా వారి న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెం: 1214ను ఇచ్చి ఆపివేసిందన్నారు. జిల్లాలో నిర్మాణ రంగంలోని 36 రకాల వత్తుల్లో సుమారు 1.50 లక్షల మంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం బోర్డును పునరుద్ధరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వి.బి. రాజు, వై.కొండలరావు, యం. బాబూరావు, ఆర్. సత్యనారాయణ, యస్. సుబ్బారెడ్డి, జానీ, పి. కష్ణ, సిఐటియు జిల్లా నాయకులు యం.యన్. పాత్రుడు. యం.సోమేశ్వరరావు పాల్గొన్నారు. **చందర్లపాడు :** చందర్లపాడులో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో చందర్లపాడు బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియున్ నాయకులు తోట రామారావు, శివారెడ్డి, నంద్రు శీను పాల్గొన్నారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలు మండలంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్‌కు సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరావు వినతిపత్రం అందజేశారు. వీర్ల వరసంహారావు, కె.తిరుపతిరావు ఎం.నాని వెలిసాల గాలీబు ఎస్ కే. సాహెబ్ ఎ.వాగుల మిరా పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** భవన ఇతర నిర్మాణ కార్మికులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా కమిటీ పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ పెండ్యాల.వెంకటేశ్వరరావు, సెక్రెటరీ పల్లెకంటి.వీరయ్య మాట్లాడారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బాజీ, శ్రీకాంత్, నాగరాజు, వీరయ్య నాయక్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల భవన నిర్మాణ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ సుశీలదేవికి వినతిపత్రం అందజేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు మాట్లాడారు. **మైలవరం :** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు అందజేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తెనాలి నరసింహారావు మాట్లాడారు. కోశాధికారి డి.వెంకటేశ్వర రావు, వి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం, కార్మిక శాఖ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడారు. సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, కోట రవికుమార్, బిల్డింగ్ వర్కర్ యూనియున్ నాయకులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు విస్సన్నపేట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం రైతు సంఘం నాయకులు గద్దల రామకష్ణ పులిబళ్ళ ఏడుకొండలు తాపీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా యూనియన్ సెక్రటరీ పోతురాజు శ్రీనివాసరావు మురళీమోహన్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తెరిపించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడారు. **తిరువూరు :** తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వర రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. **నందిగామ :** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో చందర్లపాడు బస్టాండ్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. బిల్డింగ్ వర్కర్ యూనియున్ నాయకులు తోట రామారావు, శివారెడ్డి, నందు శీను, ఎస్.కె అబ్దుల్, రంజాన్, పాల్గొన్నారు.

విజయవాడలో...

చందర్లపాడులో...

ఎ.కొండూరులో...

ప్రజా సమస్యలపై సిపిఎం 'ప్రజాపోరు' ప్రారంభం

14న కలెక్టరేట్ వద్ద ధర్నా

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ జిల్లాలో 'ప్రజాపోరు' యాత్ర ప్రారంభమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. అధిక ధరలు, మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా, మద్యం నియంత్రణ, ఖాళీ పోస్టుల భర్తీ కోరుతూ చేపట్టిన ఈ ప్రజాపోరు యాత్ర ఈనెల 14వ తేదీ వరకూ కొనసాగుతుందన్నారు. గవర్నర్‌పేట శ్రీశ్రీ భవన్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజాపోరులో భాగంగా కరపత్రాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి ప్రచారం చేస్తామని, ఈనెల 14న జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం పశ్చిమ, సెంట్రల్ సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, తూర్పు సిటీ ఇన్చార్జి పి.కృష్ణ పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** ఈ నెల 14 వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం, సిఐటియు మండల, కార్యదర్శి. దారా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పెనుగంచిప్రోలు గ్రామంలో శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. **వీరులపాడు :** ప్రజాపోరును విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **నందిగామ :** నవంబర్ 8 నుండి 14 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరు యాత్ర జరుగుతుందని నందిగామ సిపిఎం కార్యదర్శి కటారపు గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ పట్టణం 19, 20, 2 వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కరి వెంకటేశ్వరావు, జి గోపి నాయక్, ఆకుల వెంకటనారాయణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** పెరిగిన అధిక ధరలను తగ్గించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమాన్ని ఆ పార్టీ తిరువూరు పట్టణ కమిటీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక జంట థియేటర్ల సెంటర్‌లో ప్రజాపోరు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రూప్ మీటింగ్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల. నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.వి.భద్రం, పట్టణ కమిటీ సభ్యులు బలగాని వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడారు. సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, **రెడ్డిగూడెం :** సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు రెడ్డిగూడెం సిపిఎం మండల కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తిరువూరులో

పెదపారుపూడిలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - పెదపారుపూడి (గుడివాడ) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం పెదపారుపూడి తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వచ్చిన అర్జీల పరిష్కారం వాటికి ఇచ్చిన ఎండార్స్మెంట్లు కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలకు సంబంధించి ఇళ్ళ స్థలాల పంపిణీ సంబంధించిన ఫైళ్ళు, ఆర్ఓఆర్ రిజెక్షన్స్, మ్యుటేషన్స్ ఫైళ్ళు ర్యాండం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫైళ్ళ నిర్వహణ సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి తహశీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు పరిష్కారం పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆ విషయం అర్జీదారులకు తెలియజేయాలని తహశీల్దార్ రంగారావుకి సూచించారు.

జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

అనంతరం కలెక్టర్ పెదపారుపూడిలో జిల్లా పరిషత్ హై స్కూల్ సందర్శించి, మధ్యాహ్న భోజనం అమలు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూసి, విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ డిస్ప్లే పరిశీలించారు. శుక్రవారం మెనూ ప్రకారం అన్నం ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు అందించారా లేదా అని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మెనూలో ఏఏ ఆహార పదార్థాలలో విద్యార్థులకు బాగా ఇష్టమో విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం రుచిగా శుచిగా విద్యార్థులకు అందించాలని ఎంఈఓ సురేష్, పాఠశాల హెచ్ఎం ఎం భవానిలకు సూచించారు.అనంతరం పెదపారుపూడి పిహెచ్సిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ఆసుపత్రి ప్రసవాలు గురించిన రికార్డులు, టిబి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వాటి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉన్న మందులు గురించి ఆరా తీసి పరిశీలించారు. గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, పెదపారుపూడి ఎంపీడీవో సీతా మహాలక్ష్మి కలెక్టర్ వెంట ఉన్నారు.

విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం తింటున్న కలెక్టర్

ఉయ్యూరు మండలంలో
అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

గ్రామసభల్లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : రీసర్వే భూ సమస్యలపై ఆకునూరులో శుక్రవారం గ్రామసభ నిర్వహించి భూయజమా నుల నుండి సమస్యలకు సంబంధించి 16 అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ సురేశ్ కుమార్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద సర్పంచ్ గోలి వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో రీసర్వే సందర్భంగా ఏర్పడిన భూ స మస్యలను యజమానులు అధికారుల దష్టికి తీసుకువచ్చారు. రీసర్వే డిప్యూటీ తహసీ ల్దార్ వెంకటేశ్వరరావు, సర్వేయర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలో భూ రీ సర్వే సభను శుక్రవారం నిర్వహించారు. రైతులు తమ పంట భూమిలో రీ సర్వేలో తప్పులు జరిగిన ఎడల గ్రామ సభలలో తమ అర్జీలు అందజేయాలని రీ సర్వేర్ డిటి రత్నకుమారి కోరారు. ఈ కార్యక్రమలో మండల సర్వేయర్ పర్వీన సుల్తానా, సర్పంచ్ గోసలా జ్యోతి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ రావు, విలెజ్ సర్వేయర్స్ కోటేశ్వరరావు ఫణి, రైతులు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని 104 సిబ్బంది వినతి

ప్రజాశక్తి-గన్నవరం : తమ డిమాండ్లు పరిష్కరించాలని గన్నవరం మండల 104 సిబ్బంది శుక్రవారం మండల తహసిల్దార్ శివయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజాధనము వృధా కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో 104 కృష్ణా జిల్లా కోశాధికారి బి సుబ్బారావు (డ్రైవర్) ఉమా (డీఈఓ) పాల్గొన్నారు. ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని 104 ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మచిలీపట్నం మండల 104 కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం తహసీల్దార్ మధుసూదన రావు, ఎంపిడిఓ సి హెచ్ వెంకటేష్ లకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో 104 కష్ణ జిల్లా అధ్యక్షులు అర్జా. మురళీకష్ణ, సురేష్ (డ్రైవర్) సతీష్, రాజ్ కుమార్, లక్ష్మణ్ (డీఈఓ)పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో 104 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అవనిగడ్డ తాసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 104 డ్రైవర్ జి నాంచారయ్య, డీఈఓ పి స్వాతి తదితరులు మాట్లాడారు. ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండల 104 సిబ్బంది ఎంపిడిఓ ప్రణవి, తహసీల్దార్ గోపాలకష్ణకు వినతిపత్రం శుక్రవారం అందించారు. డ్రైవర్స్ సురేష్ కుమార్, రాజారావు, నోబెల్ ప్రసాద్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శ్రీలక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

మచిలీపట్నంలో వినతిపత్రం
అందిస్తున్న 104 ఉద్యోగులు

స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రతిభావంతులైన ఎస్.సి/ఎస్.టి విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు ఈ నెల 10 తేదిన జరగాల్సిన స్క్రీనింగ్ టెస్ట్‌ను ఎం ఎల్ సి ఎలక్షన్స్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" అమలులో ఉన్నందున ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు జిల్లా ఎస్.సి సంక్షేమం మరియు సాధికారిత అధికారి షాహిద్ బాబు షేక్ తెలిపారు. తదుపరి జరుగు డీఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షా తేదిని అభ్యర్థులకు తెలియజేస్తామన్నారు. కావున జిల్లాలో ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకొనిన అభ్యర్థులందరూ ఈ విషయన్ని గమనించాలని తెలిపారు.

సిపిఎం కార్యదర్శులుగా ఆదిశేషు, రాజేష్ ఎన్నిక

మోపిదేవిలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ఉయ్యూరులో మాట్లాడుతున్న ఎం. హరిబాబు

ప్రజాశక్తి మోపిదేవి : ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు, ఉద్యమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అటు పట్టణ ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలకు కృషి చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగయ్య తిప్ప గ్రామంలో సిపిఎం మోపిదేవి మండల మహాసభ జరిగింది. ఈ సభకు మరిదు సురేష్ బాబు అధ్యక్షత వహించారు. మండల కమిటీ కార్యదర్శిగా బండి ఆదిశేషు, సభ్యులుగా కర్ర వెంకటేశ్వరావు, బెజవాడ నాగేశ్వరావు, సిరివెళ్ల రాజశేఖర్, మరిదు సురేష్ బాబు, బండి నిర్మల, పులివర్తి నాగమల్లేశ్వరరావులను ఎన్నికయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరాడాల్సిన వాటిని గుర్తించి తీర్మానాలు చేశారు. మేరకనపల్లి భూ సమస్య నడివి లంక రోడ్డు నిర్మాణం మోపిదేవి వారపు నుండి కళ్ళేపల్లి వరకు కష్ణా నది కరగట్ట రోడ్డు అభివద్ధి, వెంకటాపురం కాలనీ అభివద్ధి శ్మశాన నిర్మాణం, మోపిదేవి నుంచి చిరువోలు మీదగా మెరకనపల్లి రోడ్డు నిర్మాణం తదితర సమస్యలను గుర్తించారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు సీలం నారాయణరావు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నిత్యావసర వస్తువులపై అధిక రేట్లు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాయని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం హరిబాబు అన్నారు. శుక్రవారం ఉయ్యూరులోని కామ్రేడ్ నెమ్మాది ఏడుకొండలు నగర్ లో సిపిఎం పట్టణ 7వ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పేరుతో సామాన్య ప్రజలు దోపిడీకి గురవుతున్నారన్నారు. తొలుత కమిటీ సభ్యులు ఎస్ కే ఇస్మాయిల్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏడుకొండలు గిద్దల ఎల్లయ్య చిత్రపటాలకు హరిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి బి రాజేష్ నివేదిక సమర్పించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బి రాజేష్ పట్టణ కార్యదర్శిగా, సభ్యులుగా పి లక్ష్మణరావు, సజ్జ బాలగంగాధర తిలక్, ఎన్ గోపాల్, ఎస్కే ఇస్మాయిల్, బి కీర్తి సిహెచ్ వెంకటరత్నం, ఎం వీరయ్య ఎన్నికయ్యారు.

'ప్రజా పోరుయాత్ర' కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : సిపిఎం పిలుపు మేరకు నవంబర్ 8 నుండి 13 వరకు ప్రజా సమస్యలు పరిష్కారానికై ప్రజా పోరు యాత్ర కరపత్రాలు స్థానిక సుందరయ్య భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ వార్డు వార్డులో కరపత్రాలు పంచుతూ నవంబర్ 14న మండల కార్యాలయం వద్ద నిరసన చేస వినతిపత్రాలు ఇస్తామన్నారు. కూరగాయలు, నిత్యవసర వస్తువులు ధరలు, వంటనూనె ధరలు రోజురోజుకి పెరుగుతున్నాయని ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలపై, పిల్లలపై, దళితులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి రజిని, ఎల్ సురేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాబాప్రసాద్‌కు సతీవియోగం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ సతీమణి శ్రీదేవి(55) శుక్రవారం గుండెపోటుతో మరణించారు.ఆమె భౌతికకాయానికి మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు జగన్నాథ రావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, మరియు బత్తిన దాసు, సీతారామయ్య నగర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీలు వ్యాపార సంస్థల ప్రతినిధులు తదితరులు నివాళులు అర్పించారు.

స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు అని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం జాతీయ రహదారి వద్ద నిర్వహించారు. హైవే మలుపు, రోడ్డు, ఇరువైపులా శుభ్రం చేసి సుందరంగా మార్చారు. నూతనంగా నిర్మిస్తున్న ముఖద్వారం వద్ద శుభ్రం చేసి పరిశుభ్రంగా మార్చారు. కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, డాక్టర్ శివప్రసాద్, గ్రామ ప్రముఖులు పైడిపాముల రాజేంద్ర, డీఆర్ఓ కార్యాలయ సీసీ తూము వెంకటేశ్వరరావు, విశ్రాంత పశు వైద్యులు డాక్టర్ మాలెంపాటి గోపాలకష్ణయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఎన్.రామారావు, తగిరిశ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఫీజుకు నగదు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి అంబటి రాజేంద్ర ప్రస్థ ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనవ రిచిన పేద విద్యార్థులకు పరీక్ష ఫీజుల నిమిత్తం 12,600 నగదును అంద జేశారు. శుక్రవారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి రేఖ రాణి కి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుబ్బారావు, సనక వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం : వర్ల

రోగాల బారినపడిన వారిని
పరామర్శిస్తున్న ఎంఎల్ఏ వర్ల

ప్రజాశక్తి - పమిడిముక్కల : సంక్షేమ ఫలాలను కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలం లోని హనుమంతపురం గ్రామంలో వేముల రంగారావుకు మొవ్వ పార్టీ సీనియర్ నాయకులు మొరాల శ్రీనివాసరావు ఆటోను బహుకరించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను త్వరలో అమలు చేస్తామని ఆయన అన్నారు. అనంతరం చికిత్సల అనంతరం విశ్రాంతి తీసుకుం టున్న రాజులపాటి సాంబశివరావు, కొండేటి అంజయ్యను ఎంఎల్ఏ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు పాల్గొన్నారు.

17న విజయవాడ మారథాన్

5కె, 10కె, 21కె పరుగు నిర్వహణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటంతో పాటు నడకను అలవాటు చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 17న విజయవాడ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 'శ్రీరామ ఫైనాన్స్ విజయవాడ మారథాన్' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మణిదీపక్ తెలిపారు. విజయవాడ మారథాన్‌కు సంబంధించి ఎంజి రోడ్డులోని ఓహోటల్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా మణి దీపక్ మాట్లాడుతూ ఇప్పటివరకు విజయవంతంగా 8 మారథాన్ నిర్వహించామని తొమ్మిదవ మారథాన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలో మీటర్ల పరుగు ఉంటుందని తెలిపారు. ఇప్పటి మారథాన్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతున్నాయని ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోనివారు చేయించుకోవచ్చని తెలిపారు. శ్రీరామ్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ ఈడుపుగంటి నాగేంద్ర, ఫణీంద్ర మాట్లాడుతూ విజయవాడ మారథాన్‌కు ఒక ప్రత్యేకత ఉందని ప్రారంభం నుండి తాము స్పాన్సర్‌గా ఉండటం ఆనందంగా ఉందని తెలిపారు. మారథాన్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్, మెడల్ ఇవ్వనున్నామని అలాగే ప్రతి విభాగంలోనూ విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరికీ టీ షర్టు, ఆర్ఎఫ్ఐడి టైమింగ్ చిప్, గుడి, బ్రేక్ ఫాస్ట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ మెడల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు విజయవాడ రన్నర్స్ డాట్ కామ్ ద్వారా గాని లేదా 7815 955 123 లేదా 9885 359 330 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. విలేకరుల సమావేశంలో శ్రీరామ్ ఫైనాన్స్ నుండి ఫనీంద్ర, విజయవాడ రన్నర్స్ సభ్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనుమ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ (మహిళలు) కృష్ణ యూనివర్సిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం ఛాంపియన్‌గా నిలిచింది. ఏజీ అండ్ ఎస్ జి కళాశాల ఉయ్యూరు ద్వితీయ స్థానం, సిద్ధార్థ మహిళా కళాశాల విజయవాడ తృతీయ స్థానాన్ని సాధించారు. అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఢిల్లీశ్వరి, అశ్వినీ బెస్ట్ ప్లేయర్స్ అవార్డును అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి తెలిపారు. విజేతలకు బహుమతులను లియో గ్లోబల్ స్టార్ కన్సల్టెన్సీ విజయవాడ వారు అందించారు.

'సెయింట్ పాల్'లో సైన్స్ ఎగ్జిబిషన్, ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - గొల్లపూడి : నల్లగుంట శివారు రాయపాడు పంచాయతీలోని సెయింట్ పాల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాయిస్ కరుణాకర్ దాస్ మాట్లాడుతూ 24 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాట వేసిందని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను చాటి చెప్పిందని ఆమె పేర్కొన్నారు. వచ్చిన అతిథులు విద్యార్థుల ప్రాజెక్టులను అభినందించారన్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు 17 స్కూల్స్ విద్యార్థులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కె.శ్రీనివాస రావు డివిజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ గవర్నమెంట్ ఆఫ్ ఎపి, ఎం.దివాకర్‌రావు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, వచ్చారు. స్కూల్ యాజ మాన్యం కరెస్పాండెంట్ ఎల్.కరుణా కర్ దాస్, అండ్ ప్రిన్సిపల్ జాయిస్ కరుణాకర్ దాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అన్నవరం గ్రామం వద్ద ఇసుకను అక్రమంగా తెలంగాణకు 3 ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు చిల్లకల్లు ఎస్.ఐ సూర్య శ్రీనివాస్ తెలిపారు. ఈ ట్రాక్టర్లు సింగవరం గ్రామానికి చెందినవిగా పోలీసులు తెలిపారు.

లారీ, ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ నుండి లోడ్ చేస్తున్న ఇసుక లారీని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సమయంలో మునేటి నుండి ట్రాక్టర్‌లో ఇసుక తీసుకువచ్చి లారీకి లోడ్ చేస్తున్నారు. అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని ఇసుక తీసుకువచ్చిన ట్రాక్టర్‌కు, లోడ్ చేస్తున్న లారీకీ అనుమతి పత్రాలు అడగ్గా, అవి లేకపోవటంతో ట్రాక్టర్, లారిని స్టేషన్ ఆవరణకు తీసుకెవచ్చి రెండు వాహనాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

భవానీ ద్వీపం సందర్శన

ప్రజాశక్తి - విజయవాడ : భవానీ ద్వీపాన్ని సందర్శించిన భవాని ద్వీప పర్యాటకాభివృద్ధి సంస్థ (బిఐటిసి) ఇన్‌ఛార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఒ) శుక్రవారం విజయ వాడలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన భవాని ద్వీపాన్ని ఇటీవల కొత్తగా (బిఐటిసి) ఇన్‌ఛార్జి సిఇఒగా బాధ్యతలు చేపట్టిన వి. స్వామి నాయుడు సందర్శించారు. ఇటీవల వరదల వల్ల సంభవించిన నష్టాన్ని సమీక్షించి, పునరుద్ధరణ కార్యక్రమాల పురోగతిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో సోమవారం నుండి అడ్వెంచరస్ గేమ్స్ (సాహస క్రీడలు) ని పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరిద్ధరించాలని, ఆర్ఒ వాటర్, మేజ్ గార్డెన్, మిర్రర్ మాజ్ పునరుద్ధరించాలని ఆదేశించారు. సౌండ్ సిస్టం పని చేయాలనీ, దారి మార్గాలలో పేరుకు పోయిన ఇసుక వారంలో తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో బిఐటిసి జనరల్ మేనేజర్ రమణి, మేనేజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి.హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధానికి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని.. విజయవాడ రూరల్, అంబాపురానికి చెందిన 15 ఏళ్ల ఓ అమ్మాయిని కడప జిల్లాకు చెందిన 34 ఏళ్ల ఓ వ్యక్తితో శుక్రవారం వివాహం చేసేందుకు ప్రయత్నించగా అక్కడి ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారని.. సమాచారాన్ని ఇక్కడి అధికారులకు తెలియజేయగా, తండ్రి, బంధువులతో మాట్లాడి అమ్మాయిని తీసుకొచ్చి సీడబ్ల్యూసీ బెంచ్ ముందు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. షార్ట్ స్టే హోం కింద అమ్మాయికి ప్రజ్వల హోంలో ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. అమ్మాయి తల్లి ఎనిమిది నెలల క్రితమే చనిపోయారని, తండ్రి మద్యానికి బానిసయినట్లు తెలిపారు.

బిసి స్టడీ సర్కిల్లో డిఎస్‌సి, ఎస్‌జిటికి ఉచిత శిక్షణ

12లోగా దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : డీఎస్సీ–ఎస్‌జీటీ పరీక్షకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఎన్‌టీఆర్ జిల్లా డైరెక్టర్ కె.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్‌టీ, మైనారిటీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా పొందిన దరఖాస్తుకు బయోడేటా, కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, టీసీ, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జెరాక్సు కాపీలను సమర్పించాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదని పేర్కొన్నారున. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికచేసి 60 రోజులపాటు ఉచితశిక్షణతోపాటు స్టైపెండ్, స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలని సూచించారు.

10న మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్

మెగా డిఎస్‌సి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈనెల 10వ తేదీన ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష జరగనుందని శ్రీనివాసరావు తెలిపారు. 749 మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు హాల్‌టికెట్లు జ్ఞానభూమి పోర్టల్ https://jnanabhumi.ap.gov.inలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కేబీఎన్ డిగ్రీ కళాశాల (విజయవాడ), ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల (ఎనికేపాడు), వికాస్ ఇంజనీరింగ్ కాలేజీ (నున్న), లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజ నీరింగ్ కళాశాల (మైలవరం) కేంద్రాల్లో జరిగే పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకల్లా రావాలని సూచించారు.

లెనిన్ సెంటర్లోనే హాకర్లకు అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ : 40 ఏళ్ల నుంచి లెనిన్ సెంటర్ ఏరియాలో హాకర్స్ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, కానీ కొద్ది రోజుల క్రితం వారందరినీ అధికారులు తొలగించడం వలన వారి జీవనోపాధి ఇబ్బందిగా తయారయిందని, తొలగించిన ఏరియాలోనే వారి వృత్తి కొనసాగించుకునే విధంగా అవకాశం కల్పించి, వారిని ఆదుకోవాలని సిటీ హాకర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. ఈ మేరకు యూనియన్ నేతలను కలుపుకొని కాశీనాథ్ నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఇదే అంశంపై అటు నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి, ఇతర శాఖల అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది, ఆటంకాలు ఎదురు కాకుండా చిరు వ్యాపారాలు చేసుకుంటారని, వారి ఇబ్బందులను గుర్తించి, లెనిన్ సెంటర్ ఏరియాలోనే హాకర్స్‌కు అవకాశం కల్పించేలా పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చి, వారిని ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన పోలీసు కమిషనర్ మాట్లాడుతూ యూనియన్ నేతలు ఇచ్చిన వినతిపత్రాన్ని తప్పని సరిగా పరిగణనలోకి తీసుకొని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌తో కూడా చర్చించి, హాకర్స్‌కు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోనున్నట్లు హామీనిచ్చారని యూనియన్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గోపి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సిపికి వినతిపత్రం ఇస్తున్న కాశీనాథ్

16 నుండి సరిగమప సింగింగ్ షో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 16 నుంచి జీ తెలుగు ఛానల్‌లో సరిగమప సింగింగ్ షో ప్రారంభమవుతుందని ఛానల్ ప్రతినిధి కె.చంద్రశేఖర తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నవంబర్ 16 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8.30 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకులు ఎస్‌పి శైలజ, కసర్ల శ్యామ్ పాల్గొంటారని తెలిపారు. ఇప్పటివరకు పలు కార్యక్ర మాలను నిర్వహించామని, ఈ కార్యక్రమం వినూత్నంగా చేస్తున్నామని తెలిపారు.

దత్తత గ్రామంలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రం జుజ్జూరు పంచాయతీ శివారు గ్రామం రంగాపురం గ్రామాన్ని లయన్స్ 316డి జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ సుప్రీమ్ వారు దత్తత తీసుకొని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్లబ్ సభ్యులు లయన్ డాక్టర్ సి.హెచ్. మనోజ్ కుమార్ డాక్టర్ పి. వి. దుర్గారాణి దంపతుల దాతృత్వంతో 3 లక్షల విలువైన బోరు, మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రామావత్ కోటి పంచాయతీ కార్యదర్శి షేక్ మీర్జావలి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మొదటి ఎపి స్టేట్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ (మెన్ అండ్ ఉమెన్) ఎక్విప్డ్, అన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2024 పవర్ లిఫ్టింగ్ పోటీలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి, లిటిల్ ఏంజిల్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీరాం బదరీ నారాయణ, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.ఆర్.ఎస్ శ్రీనివాస్, అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జనరల్ సెక్రెటరీ డి.దినేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.